మహిళా సమాఖ్యకు చెక్కులు పంపిణీ చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మహిళా సాధికారతకు సర్కార్ కృషి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, ఆగస్టు 30 : స్వయం సహాయక సంఘాలతో మహిళా సాధికారత సాధ్యమని.. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వ్యాపార రంగంలో ముందుకు రావాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం సమాఖ్య మండల అధ్యక్షురాలు అశ్విని అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య 289 మహిళా సంఘాలకు రూ.29 కోట్ల 80లక్షల 10వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని చెప్పారు. ఉపాధి కల్పించాలనే ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టడానికి అవకాశం కల్పించిందని అన్నారు. మహిళా సమాఖ్య ఏడాది పాటు ఆదాయం రూ.6.50 లక్షలు కాగా, సమాఖ్య ఏర్పడిన నుంచి ఇప్పటి వరకు రూ.50 లక్షల 68 వేలు లాభాలు పొందడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీడీవో సంధ్య, ఏపీఎం రవీందర్, మండల సమాఖ్య కార్యదర్శి శ్రీనాకుమారి, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, షాబాద్ దర్శన్, టి.మాణెయ్య, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి
నిర్వాహకులతో పట్నంలో సమావేశం

గణేష్ ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సునితారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30 : ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం శాస్త్రాగార్డెన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే, మండపాల ఏర్పాటుపై సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలాగే, మండపాల వద్ద సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసుకునేందుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అలాగే, ఇబ్రహీంపట్నం సమీపంలోని తట్టిఖానా చెక్‌డ్యాం, శేరిగూడ సమీపంలోని పులిందర్‌వాగు చెక్‌డ్యాంలను కూడా ఆమె పరిశీలించారు. ఈ చెక్‌డ్యామ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నందున మున్సిపల్ అధికారులు ముందు జాగ్రత్తగా లైటింగ్, క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి ప్రవంతి, కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్లు అల్వాల జ్యోతి వెంకట్‌రెడ్డి, సీఐ ఆంజనేయులు, నాయకులు అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంపీడీవోలు నరేందర్‌రెడ్డి, వెంకటమ్మతో పాటు పలువురు గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సీసీకెమెరాలతో నేరాల అదుపు

నేరాల అదుపులో సీసీకెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15లక్షలతో ఏర్పాటు చేసిన సుమారు 50సీసీకెమెరాలను ఆమె ప్రారంభించారు. ఇందులో శేరిగూడలో 6, ఇబ్రహీంపట్నంలో 44సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సీసీకెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, ఇతరత్రా నేరాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. ప్రజా అవసరాల కోసం సీసీకెమెరాలను ఏర్పాటు చేయటానికి ముందుకు రావాలని ఆమె పలువురిని కోరారు. ముఖ్యంగా వ్యాపారస్తులు, గేటెడ్ కమ్యూనిటీ వాసులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వాహకులు తమ ప్రాంతాల్లో సీసీకెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

షాబాద్ : గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవాలపై ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, యువకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని చెప్పారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సమావేశంలో ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కాంతారెడ్డి

తహసీల్దార్‌గా సుదర్శన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 30 : శంషాబాద్ తహసీల్దార్‌గా పని చేసిన సుదర్శన్‌రెడ్డి బదిలీ కాగా, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన రవీందర్‌దత్తు శంషాబాద్ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు.

పద్య పోటీల్లో ప్రతిభచాటిన
కత్బుల్లాపూర్ విద్యార్థిని

అనన్య

పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 30: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బొల్లారంలో విద్యార్థులకు నిర్వహించిన పద్య పోటీల్లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థిని సత్తాచాటింది. ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎన్ అనన్య పద్య పోటీల్లో తృతీయ బహుమతి సాధించింది. గైడ్ టీచర్‌గా సునీత వ్యవహరించారు. బహుమతి సాధించిన అనన్యను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 30: సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు తోటిరెడ్డి రామచంద్రారెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం పెద్దఅంబర్‌పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. రామచంద్రారెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న, కౌన్సిలర్లు రాజేందర్, జయశ్రీ, నాయకులు చిరంజీవి, సురేశ్, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 30 : మండల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో షాద్‌గనర్ కంటబడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ షాద్‌నగర్ జోన్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం పట్టణంలోని మినీస్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో షాద్‌నగర్ కుంటబడి టీం విజేతగా నిలిచిందన్నారు. విజేతగా నిలిచిన క్రికెట్ టీం త్వరలోనే జిల్లాస్థాయిలో నిర్వహించే ఫ్రీడమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన టీంకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మంచాల, ఆగస్టు 30: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని సీపీఎం నాయకుడు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ అన్నారు. మంచాల మండలం బండలేమూరు గ్రామానికి చెందిన ముడిగె మల్లయ్యకు రూ. 60వేలు, పార్వతిభానురూ. 13వేల 5వందలు, బూడిద యాదమ్మకు రూ.7వేలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింహారెడ్డి సహకారంతో మంజూరైన ఆ చెక్కులను శుక్రవారం ఆయన బాధితులకు అందజేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు బీనమోని రాజు, మల్లేశ్, రాజు, లింగం, పార్వతి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

మొయినాబాద్, ఆగస్టు 30 : ఆటో కార్మికులు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో శుక్రవారం ఆటో కార్మిక యూనియన్ కమిటీని ఏర్పాటు చేశారు. యూనియన్ అధ్యక్షుడిగా మహేందర్, కార్యదర్శిగా చెన్నయ్యను ఎన్నుకున్నారు. నూతన మోటర్ వెహికిల్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టం ప్రకారం విపరీతమైన చలానాలు వేస్తున్నారని, దీంతో ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు ఆటో కార్మికులను తీవ్రంగా వేదిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులను ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మండల అభివృద్ధి అధికారి సంధ్య

మొయినాబాద్‌లోని చిలుకూరులో ఇంటింటికీ తిరిగి సూచనలు చేస్తున్న ఎంపీడీవో సంధ్య

మొయినాబాద్, ఆగస్టు 30 : ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల అభివృద్ధి అధికారి సంధ్య అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో ప్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను శుక్రవారం ఎంపీడీవో సంధ్య పర్యవేక్షించారు. ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఇంటి పరిసరాలను గమనించి వారికి శుభ్రతపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్, డాక్టర్ సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గ్రామ కార్యదర్శులు ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజ్‌లను శుభ్రం చేయించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ట్రాక్టర్ ద్వారా సక్రమంగా చెత్త సేకరణ జరిగే విధంగా కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంచినీటి పైపులు లీకేజ్ కాకుండా మరమ్మతులు చేయించి సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది చేస్తున్న ఫీవర్ సర్వేను కూడా కార్యదర్శులు మానీటరింగ్ చేయాలని, గ్రామ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ కూడా చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, అన్నపూర్ణ, సీహెచ్‌వో వెంకట్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యుడికి ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మెరుగైన వైద్యం అందిస్తాం

మాడ్గుల, ఆగస్టు 30: ఎల్‌వోసీలు పేదలకు వరమని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్ల చెరువు గ్రామానికి చెందిన నీలం కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యేను సంప్రదించగా, స్పందించిన ఎమ్మెల్యే రూ. 2లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, శేఖర్, జగన్ పాల్గొన్నారు.

రెడ్డి సేవా సమితి భవనం ప్రారంభం

కడ్తాల్ (తలకొండపల్లి) ఆగస్టు 30 : మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు చిన్న మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో నిర్మించిన రెడ్డి సేవా సమితి భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి రెడ్డి సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి సభ్యులు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ఆయన సూచించారు. అనంతరం సీఆర్ఆర్ గ్రాంట్ కింద మంజూరైన రూ. 10 కోట్లతో నిర్మిస్తున్న అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముదిరాజ్ కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినందుకు ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేని సన్మానించారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించారు. గ్రామంలో ఇటీవల చనిపోయిన మొక్తాల శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించి రూ. 2 వేల ఆర్థికసాయం అందజేశాడు. కార్యక్రమంలో మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, శతాబ్ది టౌన్ షిప్ ఎండీ కాసు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనర్లు వాహనం నడిపితే నేరం

రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ బాలాజీ

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బాలాజీ

చేవెళ్లటౌన్, ఆగస్టు 30: మైనర్లు వాహనాలు నడిపితే నేరమని రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ బాలాజీ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ.. విద్యార్థులు 18 వసంత్సరాల తర్వాత లైసెన్స్ పొందితేనే వాహనాలు నడపాలని సూచించారు. మైనర్లు వాహనం నడిపి పట్టుపడితే వారితో పాటు వాహన యజమానిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ట్రాఫిక్ పోటీసు సిబ్బంది ఉన్నారు.

చికిత్స పొందుతూ
యువకుడి మృతి

శివకుమార్ (ఫైల్)

యాచారం, ఆగస్టు 30 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శివకుమార్ (38) అనే యువకుడు ఈ నెల 24న మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని తల వెనుక భాగంలో తీవ్రగాయాలయ్యాయి. దీంతో మెదడులో రక్తం గడ్డ కట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఐసీయూలో వారం రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ ..

కొత్తూరు, ఆగస్టు 30: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ హైవే 44పై నాట్కో చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. కొత్తూరుకు చెందిన జహంగీర్ బి (60) ఉదయం రోడ్డు దాటుతుండగా, హైదరాబాద్ నుంచి రాయచోటి వెళ్తున్న బస్సు జహంగీర్ బి ని ఢీకొట్టింది. దీంతో మహిళకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ జగదీశ్‌పై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. మృతురాలి కుమారుడు ఎండీ బురాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ
పోస్టర్ విడుదల

షాబాద్, ఆగస్టు 30: మండలంలోని మాచన్‌పల్లిలో సెప్టెంబర్ 1న నిర్వహించే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం మాచన్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బడుగు బలహీన వర్గాల ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, కులసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

వ్యవసాయ రంగంపై అవగాహన అవసరం

వ్యవసాయం సాగు గురించి విద్యార్థులకు వివరిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 30: విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయ రంగంపై అవగాహన అవసరమని పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా అన్నారు. పాఠశాలలోని 8,9వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామంలోని రైతు వెంకట్‌రెడ్డి పొలం వద్ద వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సాగు సంబంధించిన వివరాలు, పంట నాట్లు, దిగుబడి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయానికి కావాల్సిన నేల, పనిముట్లు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల గురించి విజ్ఞాన ఉపాధ్యాయురాలు రేష్మాబేగం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధరంగా ఉన్న ఏకైక దేశం భారత దేశమని, ఇక్కడ సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రథమస్థానంలో ఉందన్నారు. విద్యార్థులకు తరగతి గదిలోనే కాకుండా ప్రత్యక్షంగా వ్యవసాయం సాగు గురించి తెలియాలనే ఉద్దేశంతో వ్యవసాయ క్షేత్ర పర్యటన చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : కుటుంబ నిర్ధారణ పత్రాలు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్‌కు అందజేస్తున్న రైతులు

కడ్తాల్: న్యామతాపూర్‌లో పర్యటిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఇంటింటికీ కుటుంబ నిర్ధారణ సర్వే

ఆమనగల్లు, ఆగస్టు 30 : ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణమాఫీ ప్రక్రియకు సంబంధించి కుటుంబ నిర్ధారణ సర్వే మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మండలంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆకుతోటపల్లి, శెట్టిపల్లి గ్రామాల్లో పర్యటించి సర్వే నిర్వహించారు. శనివారం మంగళపల్లి, చింతలపల్లి గ్రామాల్లో కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రుణమాఫీ కాని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈవో భూదేవి, రైతులు పాల్గొన్నారు.

రైతుల వివరాల సేకరణ

కడ్తాల్ : మండలంలో రుణమాఫీ అందని రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామంలో రుణమాఫీ కాని, రైతుల కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్, ఫొటోలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి రుణమాఫీ అందని రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ అందుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ ఆదిలక్ష్మి, ఏఈవోలు వందన, రమేశ్, కేదార్ సింగ్, అభినవ్, రైతులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

షాబాద్, ఆగస్టు 30: దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని సర్దార్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ఆవరణ ఖాళీ స్థలంలో కోదండరామాలయం అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జగదీశ్వర్, రాంమ్మోహన్‌గుప్తా, రాఘవేందర్, బాలరాజు, కుమార్, జగదీశ్వర్, చంద్రశేఖర్, హరీశ్, శివకుమార్, సంతోష్, షబ్బీర్, శ్రీశైలం, ఇందిరమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కడ్తాల్, ఆగస్టు 30: మండల కేంద్రంలోని సాయి మందిరంలో శ్రీశక్తి లలితాంబిక భక్త బృందం ఆధ్వర్యంలో, శుక్రవారం లలితా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గంగు సత్యం పంతులు, ఎల్లికంటి వెంకటేశ్వరశర్మ అర్చక బృందం ఆలయంలో పూజలు చేసింది. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. రాత్రి సీతా రామాంజనేయస్వామి భక్త మండలి భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్లికంటి జ్ఞానప్రసూనశర్మ, సీజీఆర్ వ్యవస్థాకురాలు లీలమ్మ, పారిశ్రామికవేత్త లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, ఆంజనేయులు, సాయిరెడ్డి, మోహన్‌రెడ్డి, రాఘవేందర్, రాఘవచారి, మల్లికార్జున్, ఈశ్వరప్ప, మల్లేశ్, పాండు, ప్రభులింగం, సురేందర్‌రెడ్డి, రాములుయాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, సత్యంయాదవ్, శివశంకర్, రమేశ్‌చారి, సంతోశ్, మధు, బ్రహ్మచారి, శ్రీధర్‌పంతులు, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

అమ్మవారికి హారతిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

కడ్తాల్, ఆగస్టు 30: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రంతోపాటు పరిధిలోని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతం పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, జయప్రకాశ్‌జైన్, లింగామయ్యగౌడ్, శ్రీను, వెంకటేశ్, శ్రీనివాస్‌యాదవ్, ఆరోగ్